

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 4-09-2026 పేజీలు : 16


## తప్పిపోయిన బాలుడి అప్పగింత



మందమర్రి, సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర) : తప్పిపోయిన బాలుడిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు రామకృష్ణాపూర్ పోలీసులు అప్పగించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గురువారం అమ్మ గార్డెన్ చౌరస్తాలలో అనుమానాస్పదంగా బాలుడు కనిపించడంతో స్థానికులు 112 సహాయంతో పోలీసుల సమాచారం అందించారు. మందమర్రి దొరల బంగ్లా ప్రాంతానికి చెందిన తప్పిపోయిన బాలునిగా గుర్తించిన ఎస్సై జాడి శ్రీధర్ కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ పిలిపించి అప్పగించారు.



## శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

### – మంత్రి పొన్నం ప్రభాకర్

అక్కన్నపేట సెప్టెంబర్ 3 విజన్ ఆంధ్ర శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజలకు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీకృష్ణుడి జీవితం ధర్మం, సత్యం, న్యాయం కోసం పోరాడే స్ఫూర్తిని అందిస్తుందని మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, సోదరభావం, ఐక్యత, మానవతా విలువలను పెంపొందించుకోవాలని సూచించారు.

శ్రీకృష్ణుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.



## శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భగవద్గీత బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని సీఎం అన్నారు. శ్రీకృష్ణుడి తత్వాన్ని అర్థం చేసుకుని, ఆయన బోధనలను ఆచరిస్తే జీవితంలో ప్రతి పనిలో విజయాన్ని సాధించవచ్చని అన్నారు. శ్రీకృష్ణుడి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు.

# హామీలు 420

## రైతుకు మిగిలింది గోస!



- రైతుల కోసం చల్లా ధర్మారెడ్డి పోరుబాట"
- దామెర నుండి నడికుడ వరకు ఎస్సారెస్పీ కాలువలో పాదయాత్ర..
- స్వచ్ఛందంగా తరలిన రైతులు..
- వర్షంలోనూ కొనసాగిన పాదయాత్ర..
- మంగళ హారతులతో ఘన స్వాగతం పలికన మహిళలు,రైతులు..
- ఎడ్లబండ్లతో..ట్రాక్టర్లతో భారీ ర్యాలీ..
- రైతులతో కలిసి ఎడ్ల బండి.. ట్రాక్టర్ నడిపిన చల్లా ధర్మారెడ్డి..
- రైతుల గోస రేవంత్ రెడ్డికి తగులుతుంది..
- 420 హామీలతో మోసం.. రైతుల కన్నీటికి సమాధానం చెప్పాల్సిందే..
- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

10 పేజీలో...

## మహిళ వార్డుసభ్యుల జాడెక్కడ?

- డిపిఓ సాక్షిగా గ్రామసభకు హాజరుకానీ మహిళ వార్డుసభ్యులు
- డిపిఓ హాజరైన గ్రామసభకు సైతం మహిళ వార్డుసభ్యులు గైహాజరు
- మహిళ వార్డుసభ్యులు ఇళ్లకే పరిమితమా...?
- 9 నెలలు గడుస్తున్నా అధికారిక సమావేశాలకు హాజరు కానీ మహిళ వార్డుసభ్యులు
- వార్త పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారుల చర్యలు శూన్యం..
- చోద్యం చూస్తున్న అధికారులు,సర్పంచ్.

2 పేజీలో...

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

- సంక్షేమము పథకాలే మన ఆయుధం
- ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
-ప్రజల ఆశీర్వాదం..
-కాంగ్రెస్ ప్రభుత్వానికి 1000 రోజుల విజయపథం

10 పేజీలో...

## ధనీ హుజూర్ స్వామీజీ మహారాజ్ జయంతి

విజన్ ఆంధ్ర ప్రతినిధి సెప్టెంబరు 03 దయాల్‌బాగ్, ఆగ్రాలో జన్మాష్టమి రోజున పరమ పురుష్ పూరన్ ధనీ హుజూర్ స్వామీజీ మహారాజ్ పవిత్ర భండారా దయాల్‌బాగ్, ఆగ్రా – రాధాస్వామి మత ప్రవర్తకులు, మొదటి సంత్ సత్‌గురువు అయిన పరమ పురుష్ పూరన్ ధనీ హుజూర్ స్వామీజీ మహారాజ్ జయంతి సందర్భంగా పవిత్ర భండారా ఉత్సవం శుక్రవారం, సెప్టెంబర్ 4, 2026 జన్మాష్టమి రోజున దయాల్ బాగ్, ఆగ్రాలో భక్తి, శ్రద్ధాభావాలతో జరుపబడుతుంది. హుజూర్ స్వామీజీ మహారాజ్ 1818 ఆగస్టు 24–25 మధ్య పవిత్ర జన్మాష్టమి రాత్రి ఆగ్రాలోని పన్నీ గలీలో సేఠ్ శివ్ దయాల్ సింగ్ జీగా అవతరించారు. ఆయన జీవుల ఉద్ధరణకు నిజ్ ఘర్ ప్రాప్తికి ప్రత్యక్ష మార్గమైన సూరత్–శబ్ద–యోగాన్ని ప్రకాశింపజేసి, 1861 ఫిబ్రవరి 15 వసంత పంచమి రోజున సర్వసాధారణ సత్సంగీయులకు రాధాస్వామి సత్సంగ ద్వారాలను తెరిచారు. భండారా వారం సెప్టెంబర్ 2 నుండి 6, 2026 వరకు జరుపబడుతుంది. ఈ పవిత్ర ఉత్సవం సెప్టెంబర్ 4న భారతదేశం మరియు విదేశాల్లోని వివిధ శాఖలలో కూడా భక్తితో జరుపబ డుతుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తూర్పు రాష్ట్రాలు మరియు యూరప్ నుండి అనుమతించబడిన శాఖల సత్సంగీ సోదర సోదరీమణులు మరియు రిజిస్టర్డ్ జిజ్ఞాసు పాల్గొనేవారు దయాల్‌బాగ్‌కు విచ్చేయనున్నారు. పవిత్ర గురు పరంపరలో, అత్యంత పూజ్య హుజూర్ ప్రొఫెసర్ ప్రేమ్ సరన్ సత్సంగీ సాహబ్ గారు దయాల్‌బాగ్ యొక్క ఎనిమిదవ మరియు ప్రస్తుత వక్త్ సంత్ సత్‌గురువుగా విరాజమానులై ఉన్నారు. సెప్టెంబర్ 4 కార్యక్రమం: ఉదయం పవిత్ర ఆరతి మరియు రెండవ సెషన్‌లో పొలాలలో పవిత్ర భండారా నిర్వహించబడుతుంది.స్వామీజీ మహారాజ్ బోధించిన ఆధ్యాత్మికత, సేవ, సాదా జీవనం, విద్య, వ్యవసాయం మరియు సహకార సమాజ జీవనం యొక్క విశిష్ట సమ్మేళనాన్ని దయాల్‌బాగ్ ప్రస్తుతం చేస్తోంది.



## సర్వేపల్లి ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

**- గ్రామ సర్పంచ్ నందికంటి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,**

చౌటకూర్ సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర):- మండల పరిధిలోని సర్వేపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచిత యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ నందికంటి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిరోజూ క్రమశిక్షణతో బడికి హాజరై, శ్రద్ధగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో కూడిన విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల కనీస వసతుల కల్పనకు గ్రామ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీనరసింహులు, వార్డు సభ్యులు నాగుల్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

మాడుగుల, సెప్టెంబర్ 3, (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన తోలు లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కళ్ళు భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు లక్ష్మణాచారి, జానీ, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పోసానిపల్లిలో 147 మంది ఓటర్ల యస్ఐఆర్ వెరిఫికేషన్ పూర్తి

**- 100% శాతం ముగిసిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కే. శంకర్ తెలిపారు.**

చౌటకూర్ సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర ): మండల పరిధిలోని పోసానిపల్లి గ్రామపంచాయతీలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (యస్ఐఆర్) వెరిఫికేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. పంచాయతీ పరిధిలో మొత్తం 147 మంది ఓటర్లకు సంబంధించి చేపట్టిన పరిశీలన 100% శాతం ముగిసిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కే. శంకర్ తెలిపారు. ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధ్రువీకరించిన తర్వాతే ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా పారదర్శకంగా చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అశోక్, బీఎల్వో లక్ష్మి, సర్పంచ్ రేణుక బాలరాజు, ఉప సర్పంచ్ రమేష్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు



# మహిళ వార్డుసభ్యుల జాడెక్కడ.....?

- డిపిఓ సాక్షిగా గ్రామసభకు హాజరుకానీ మహిళ వార్డుసభ్యులు
- డిపిఓ హాజరైన గ్రామసభకు సైతం మహిళ వార్డుసభ్యులు గైహాజరు
- మహిళ వార్డుసభ్యులు ఇళ్లకే పరిమితమా...?
- 9 నెలలు గడుస్తున్నా అధికారిక సమావేశాలకు హాజరు కానీ మహిళ వార్డుసభ్యులు
- వార్త పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారుల చర్యలు శూన్యం..
- చోద్యం చూస్తున్న అధికారులు,సర్పంచ్.

నందిగామ:సెప్టెంబర్ 03(విజన్ ఆంధ్ర న్యూస్); పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని భారత రాజ్యాంగం మహిళలకు కూడా సమానంగా రిజర్వేషన్ కల్పించిన విషయం అందరికి తెలిసిందే.ఇక్కడ మాత్రం ఆ నిబంధనలు పని చేయవు.ఎలాంటి అధికారిక సమావేశానికైన,గ్రామసభలకైన, పాలకవర్గ సమావేశాలకు సైతం మహిళ వార్డుసభ్యులు గైహాజరవడం ఆనవాయితీగా వస్తుంది.ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమి తెలియదన్నట్లు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది.మరోపక్క ప్రభుత్వం మహిళలు మహారాణులు అవ్వాలని అన్ని రంగాల్లో దూసుకుపోవాలని ఆకాంక్షిస్తుంటే,వీళ్ళేమో మేము ఇళ్లకే పరిమితం అనే చందంగా వ్యవహరిస్తున్నారు.వివరాల్లోకి వెళితే నందిగామ గ్రామ పంచాయతీలోని మహిళా వార్డు సభ్యులు వార్డులోని సమస్యలను తెలుసుకోవడంలో, వాటిని పరిష్కారం చేయడంలో ఎక్కడ కనిపించడం లేదని,కనీసం అధికారిక సమావేశాలకు కూడ మహిళ వార్డుసభ్యులు హాజరు కాకపోవడం ఆశ్చర్యానికి తావిస్తోంది.

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం మండల కేంద్రమైన నందిగామ గ్రామ గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం నిర్వహించిన గ్రామ సభకు ముఖ్యఅతిథులుగా డిపిఓ(జిల్లా పంచాయతీ అధికారి) సురేష్ మోహన్ హాజరయ్యారు.ఎవరైతే మాకేంటి అనుకున్నారో,వీళ్ళేం చేస్తారులే అనుకున్నారో ఏమో కానీ డిపిఓ(జిల్లా పంచాయతీ అధికారి) సురేష్ మోహన్ సాక్షిగా మహిళ వార్డుసభ్యులు మూకుమ్మడిగా గైహాజరు అవ్వడం తీవ్ర చర్చానియంశ నీయంగా మారింది.ఒక జిల్లా అధికారి వచ్చినప్పటికీ గ్రామసభకు మహిళ వార్డుసభ్యులు రాకపోవడం ఏంటని,ఇలాంటి వాళ్ళు వార్డు సభ్యులుగా ఎందుకు నిలుచుంటారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

**చోద్యం చూస్తున్న...అధికారులు,సర్పంచ్....**

పంచాయతీ ఎన్నికై తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటి నుంచి అధికారిక సమావేశాలకు,గ్రామసభలకు,పాలకవర్గ సమావేశాలకు సైతం మహిళ వార్డుసభ్యులు గైహాజరు కావడంపై స్థానిక అధికారులు,సర్పంచ్ చూసిచూడనట్లుగా వ్యవహరించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**వార్త పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారుల చర్యలు శూన్యం.....**

పలుమార్లు వార్త పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారుల చర్యలు శూన్యమని, అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో పెరుమళ్లకేరుక...?? ఒక జిల్లా అధికారి హాజరైన సమావేశానికి సైతం హాజరుకాని వార్డుసభ్యులపై ఇప్పటికైన అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సిందే....

# రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలన అట్టర్ ఫ్లాప్

గజ్వేల్, 03 సెప్టెంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని, 6 గ్యారెంటీలు సహ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, నాయకులు గ్యాదరి బాలమల్లు, రాధాకృష్ణ శర్మ తదితరులు హాజరయ్యారు. ఈ నిరసనలో వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎకరానికి 15,000 ఇస్తామని ధోకా చేశారని, వ్యవసాయ కూలీలకు 12,000 ఇస్తామన్న హామీని నీరుగార్చారని మండిపడ్డారు. రైతు బీమా ప్రీమియం చెల్లించకుండా పక్కన పెట్టారని, పంటలకు బోనస్ ఇవ్వకుండా ఎగవేస్తున్నారని విమర్శించారు. కరెంట్ కోతలతో అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో 1,000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ జాబ్ లెస్ క్యాలెండర్గా మారిందన్నారు. 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయకుండా మోసం చేశారని, హక్కులకై పోరాడుతున్న విద్యార్థులు, నిరుద్యోగులపై లాఠీచార్జీలు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రూ. 12,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్మెంట్ బాకీలు చెల్లించకుండా విద్యారంగాన్ని విధ్వంసం చేశారన్నారు. ప్రతి మహిళకు నెలకు 2,500, తులం బంగారం, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను తుంగలో తొక్కి మహిళా లోకాన్ని మోసగించారని ఆరోపించారు. వృద్ధులు, వికలాంగులు, పింఛన్‌దారులకు 4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి కొత్త పింఛన్లు ఇవ్వకపోగా, 3.5 లక్షల పాత పింఛన్లకు కోత పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ డిక్లరేషన్ పేరిట దగా చేశారన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ ఉన్న డీఏలు, 10,000 కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. పల్లె, పట్టణ ప్రగతి నిధులను నిలిపివేశారని, సర్పంచులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. హైడ్రా, మూసీ బ్యూటిఫికేషన్ పేరిట వేలాది మంది పేదల పొట్ట కొట్టి రోడ్డున పడేశారని, తెలంగాణ ఖజానాను ఢిల్లీ పెద్దలకు మూటలు మోస్తూ పాలనను సంక్షోభంలోకి నెట్టారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# సుల్తాన్‌పూర్ లో పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

చౌటకూర్ సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత యూనిఫాంలను పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చంటి గీతారాణి రమేష్ అధ్యక్షత వహించి, తన చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, యూనిఫాంలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు గ్రామ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం



చేశారు. విద్యార్థులు చదువులో రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి పావని, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**- మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

బోథ్. సెప్టెంబర్ 3. (విజన్ ఆంధ్ర) : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శ్రీశ్రీశ్రీ పరమహంస సచ్చిదానంద సద్గురు శ్రీ శబరి మతాజీ ఆశ్రమం కనుగుట్ట లో ఘనంగా నిర్వహిస్తున్న అఖండ జ్యోతి మహోత్సవ కార్యక్రమానికి గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుగుట్ట గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతుందని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో కనుగుట్ట గ్రామస్థులు తనను కలిసి ఆశ్రమ నిర్మాణంలో తోడ్పాటును అందించాలని కోరగా తాను వెంటనే స్పందించి నిర్మాణానికి ఆర్థిక సహాయంను అందించానని శబరి మతా ఆశీర్వాదంతో తాను ఆర్థిక సహాయం చేయగలగినానని ఆయన అన్నారు. కనుగుట్ట లో జరుగుతున్న ఈ అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. భవిష్యత్ లో ఆశ్రమము అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని అన్నారు. గత నెల నుండి అత్యంత వైభవంగా అఖండ జ్యోతి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కనుగుట్ట గ్రామస్థులను అభినందించారు. నిత్యం భజన బృందాలచే భజన గీతాలను ఆలపిస్తున్నారు. నిత్యం అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆయనకు గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, నిర్మల్, మహారాష్ట్ర ల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు జీవో విడుదల చేయాలి

వెంకటాపురం–,సెప్టెంబర్03 (విజన్ ఆంధ్ర): తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేయాలని, కార్మిక, రవాణా శాఖ మంత్రులు జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరపాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ఆగస్టు 27న రవాణా మంత్రి సమక్షంలో జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరిపి, సెప్టెంబర్ 1న కార్మిక శాఖ మంత్రితో కలిసి సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ, సెప్టెంబర్ 1 వచ్చి వెళ్లినా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీ నాయకులతో సమావేశం నిర్వహించలేదని పేర్కొన్నారు. మరో వారం రోజుల్లో సమావేశానికి పిలుస్తామని చెబుతూ కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ బీఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం వెంకటాపురం మండల కేంద్రము లో అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సంక్షేమ బోర్డు జీవో విడుదల చేయాలని, జేఏసీతో మంత్రులు చర్చలు జరపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మద్దుకూరు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి జల్లిగంపల లక్ష్మీపతి, కోశాధికారి బొల్లికొండ దేవేందర్, కమిటీ సభ్యులు చిట్యాల శ్రీను, జనగామ మోహన్బాబు, దిలీప్, కొమ్మనపల్లి రాజు, గజ్జురు సత్యనారాయణ, కొడాలి సత్యం, ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉద్యోగుల సంకల్ప సభను విజయవంతం చేయాలి

**- సంగారెడ్డి జిల్లా నుంచి సెప్టెంబర్ 6న హైదరాబాద్‌కు తరలిరావాలని జీపీఓలకు పిలుపు**

చౌటకూర్, సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర):– తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న లిలి"ఉద్యోగుల సంకల్ప సభ"లిలిను విజయవంతం చేయాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సంకల్ప సభకు ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పిఆర్సి సి, డి ఈ ల సాధనతో పాటు సిపియస్ రద్దు చేసి, ఓ పి యస్ పునరుద్ధరించాలనే డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రతి మండలం నుంచి గ్రామ పాలన ఆఫీసర్లు పెద్ద సంఖ్యలో సెప్టెంబర్ 6న హైదరాబాద్‌కు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల ఐక్యతను చాటేలా కుటుంబ సమేతంగా సంకల్ప సభకు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సెప్టెంబర్ 6న ఉద్యోగుల సంకల్ప సభకు కదలిరండి.. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలుద్దాం" అని జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్. సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మణ్, జిల్లా సలహాదారు డి. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదర్శ పాఠశాలలో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కోహెడ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 03: కోహెడ మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలను గురువారం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా,పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుని భక్తి గీతాలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. వివిధ రంగుల దుస్తులు,అలంకరణలతో కృష్ణుడు,గోపికల వేషాల్లో వచ్చిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతం, శ్రీకృష్ణాష్టమి పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా,చిన్నికృష్ణులు ఉట్టి కొట్టేందుకు ఉత్సాహంగా పోటీపడ్డారు. విద్యార్థుల కేరింతలు,భక్తి గీతాలతో పాఠశాల ఆవరణ అంతా సందడిగా మారింది. పండుగ సంప్రదాయాలు,



సంస్కృతిపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా వేడుకలను నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆశోద శైలజ,కరస్పాండెంట్ ఆశోద అంజయ్య,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణలో ప్రభుత్వాలు విఫలం? యూఎస్‌ఎఫ్ఐ

**- యూఎస్‌ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ విమర్శ**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు, దాడులు కొనసాగుతున్నా వాటి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ విమర్శించారు. మహిళల భద్రతకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టి, నిందితులపై కఠినంగా వ్యవహరించాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

**మహిళల భద్రతకు మరింత కఠిన చర్యలు అవసరం**

ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం ఇప్పటికే పలు చట్టాలు, ప్రత్యేక వ్యవస్థలు ఉన్నప్పటికీ అఘాయిత్యాలు చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు. మహిళలు, బాలికలకు పూర్తి భద్రత కల్పించేలా ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు.

**షీ టీమ్స్ ఉన్నా అఘాయిత్యాలు ఆగడం లేదు**

మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ వంటి ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసినప్పటికీ రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై వేధింపులు, దాడులు, అఘాయిత్యాలు చోటుచేసుకోవడం బాధాకరమని చంద్రకాంత్ అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో వ్యవస్థలు మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**



మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై ఎలాంటి జాప్యం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నేరం చేసిన వారికి కఠిన శిక్షలు పడేలా దర్యాప్తు, న్యాయ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.

**మహిళల్లో భద్రతా భావం కల్పించాలి**

ప్రభుత్వాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా మహిళల భద్రతకు ఆచరణాత్మక చర్యలు చేపట్టాలని చంద్రకాంత్ అన్నారు. మహిళలు నిర్భయంగా బయటకు వెళ్లే పరిస్థితులు కల్పించడంతో పాటు, ఫిర్యాదులపై తక్షణమే స్పందించే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు.

**యూఎస్‌ఎఫ్ఐగా ప్రభుత్వాలకు డిమాండ్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు మరిన్ని కఠినమైన చర్యలు చేపట్టి, అఘాయిత్యాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని యూఎస్ఎఫ్ఐ తరఫున చంద్రకాంత్ డిమాండ్ చేశారు. మహిళల గౌరవం, భద్రతకు భంగం కలిగించే ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# ఇన్చార్జి ఎంపీడీవోగా యూసుఫ్

విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండల పరిషత్ కార్యాలయం ఇన్చార్జి ఎంపీడీవోగా యూసుఫ్ బాధ్యతలు చేపట్టారు గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో శంకర్ పదవి విరమణ పొందారు దీంతో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న యూసుఫ్ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు హత్నూర ఇంచార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు సమనీయంతో మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు



# పోసానిపల్లిలో ఘనంగా జల్ మహోత్సవ్ కార్యక్రమం



## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

బోథ్, సెప్టెంబర్ 3. (విజన్ ఆంధ్ర) : బోథ్ మండలం లోని ధన్నూర్ బి ప్రాథమిక పాఠశాలలో గురువారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాల విద్యార్థినిలు గోపికమ్మ వేశాధారణలో ,విద్యార్థులు శ్రీ కృష్ణుని వేశాధారణలో చూడు ముచ్చటగా, కనులకు కట్టినట్లుగా అంకరణతో వచ్చారు.పాఠశాల ప్రాంగణం ఒక పండుగ వాతావరణాన్ని తలపించేలా , రంగు రంగుల తోరణాలతో ఉట్టికొట్టే విధానం అందరిని అబ్బురపరచింది.విద్యార్థులు, ఉపాధ్యాయురాల్లు కలిసి నృత్యం చేస్తుంటే చూపరుల ఆనందం ఉరకలు పరుగులేసింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేటి యువత ఫారెన్ సంస్కృతిపై మోజుపడి చెడు మార్గంలో నడుస్తున్నారన్నారు.ఇప్పటికైనా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ, భావితరాలకు అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిల్పాంజలి, ఉపాధ్యాయులు రాథోడ్ సవిత, యాల్ల స్వప్న,మాడ ప్రశాంత్ కుమార్, బోనగిరి సారిక,కుంట శకుంతల, ఆసాల ఉ మారాణి, షేక్ వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మారెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సామగ్రి పంపిణీ

చౌటకూర్ సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర ): మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గురువారం పలు రకాల సామగ్రిని పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రంక్ బాక్స్‌లు, షూస్, సబ్బులు, బ్యాగులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహ అధికారి భవాని, వార్డు సభ్యులు సుభాష్, పాఠశాల సిబ్బంది అనురాధ, స్రవంతి, సోనేష్ పాల్గొని విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి కావాల్సిన సామగ్రిని అందించడం పట్ల విద్యార్థులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

**- ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ద్వారా తాగునీరు అందుతున్నట్లు నిర్ధారణ.. సర్పంచ్‌కు హర్ ఘర్ జల్ సర్టిఫికెట్ అందజేత**

**- నాగ సాయి - ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**



చౌటకూర్ సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర ): మండల పరిధిలోని పోసానిపల్లి గ్రామంలో జల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ద్వారా తాగునీరు అందుతున్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి నిర్ధారించారు.అనంతరం గ్రామానికి సంబంధించిన హర్ ఘర్ జల్ సర్టిఫికెట్‌ను గ్రామ సర్పంచ్‌కు అందజేశారు. అలాగే మిషన్ భగీరథ పథకానికి సంబంధించిన 7 రిజిస్టర్లను గ్రామ పంచాయతీకి అప్పగించారు. గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా కొనసాగేందుకు సంబంధిత రికార్డులను పంచాయతీ వద్ద అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు నిరంతరం తాగునీటిని అందించడంలో సేవలందిస్తున్న గ్రామ పంచాయతీ వాటర్‌మ్యాన్‌ను ఘనంగా సన్మానించారు. గ్రామంలో తాగునీటి సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు ఆయనను అభినందించారు.జల్ మహోత్సవ్ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో తాగునీటి లభ్యత, నల్లా కనెక్షన్లు, మిషన్ భగీరథకు సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక బాల్రాజ్, ఎంపీడీవో శంకర్,నాగ సాయి -- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొల్ల గోపాల్, బోగిని సత్యనారాయణ, బోగిని యాదయ్య, ఎల్లపుల యాదయ్య, బోగిని మల్లేశం, అనిల్ కుమార్, ఆంజనేయులు, సాంబయ్య, గొల్ల మైపాల్ తదితరులు పాల్గొన్నారు

## మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం: సర్పంచ్ అశోక్

**- ఇంద్రారెడ్డి నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం**



చేవెళ్ల, సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర) : మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని సర్పంచ్ పులుమామిడి అశోక్ తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్‌లో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.5 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ... పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కాలనీలో మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను గుర్తించి డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. పనులను నాణ్యతగా చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను దశలవారీగా కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. డ్రైనేజీ పనులు పూర్తయితే మురుగునీటి సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై గులాబీ గర్జన

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ శ్రేణుల ధర్నాలు
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలపై విచారణకు డిమాండ్
- పెండింగ్‌లో ఉన్న జీవో--59 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని వినతి
- ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పాలనలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు వ్యతిరేకంగా వారం రోజులపాటు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ధర్నాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలను నిరసించారు. అనంతరం పలు డిమాండ్లతో రెవెన్యూ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

అర్హులకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అర్హత ఆధారంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించామని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులకు దక్కాల్సిన ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. దళారుల ప్రమేయంపై సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జీవో--59 దరఖాస్తులు పరిష్కరించాలి

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న జీవో--59 కింద దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, అర్హులైన పేదల ఇళ్లను క్రమబద్ధీకరించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితికి ముగింపు పలికి, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇవ్వాలి

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రభుత్వం ప్రజలకు పూర్తి వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణానికి ఎక్కడ ప్రభుత్వ భూమిని కేటాయించారు? ఎన్ని ఇళ్లను నిర్మించనున్నారు? నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి? ఎప్పటిలోగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఇళ్ల కోసం దరఖాస్తుదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరపాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తూ దళారులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారులకు వినతిపత్రం

డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలపై సమగ్ర విచారణ, జీవో--59 క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిష్కారం, దళారులపై చర్యలు తదితర డిమాండ్లతో బీఆర్‌ఎస్ నాయకులు రెవెన్యూ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన అష్ట గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్

ముధోల్ :సెప్టెంబర్ 03:విజన్ ఆంధ్ర : ముధోల్ :మండలంలోని అష్ట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ అర్హులైన లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అష్ట గ్రామానికి సుమారు 903 రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులను అందజేస్తామని పేర్కొన్నారు. ఎవరికైనా ప్రస్తుతం రేషన్ కార్డు అందకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

ఇప్పటివరకు రేషన్ కార్డు లేని అర్హులు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గ్రామంలో సుమారు 220కు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ లోలం భూమన్న, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఉపసర్పంచ్ సావిత్రి కోటయ్య, వార్డు సభ్యులు ప్రమీల, సురేష్, చిన్నన్న, బొంగు సాయిలు, యుద్ధ సాయిలు, బొంత రజిత, సునీతతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా తురకల ఖానాపూర్, తారకంపేట్ గ్రామంలో సంత (అంగడి) ప్రారంభం

విజన్ ఆంధ్ర :హత్నూర మండల పరిధిలోని

తురకల ఖానాపూర్, తారకంపేట్ గ్రామంలో బుధవారం నాడు నూతనంగా సంతను గ్రామస్తులు గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన అంగడి తో చుట్టు పక్క గ్రామా ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు, వ్యాపారస్తులకు కొనుగోలుదారులకు సౌకర్యవంతంగానూ అందుబాటులో ఉంటుందని వారన్నారు. ఇట్టి అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకుని తమ గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. సంతకు వచ్చిన వ్యాపారస్తు లకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వరూపయాద గౌడ్ వార్డు సభ్యులు వంజరి లావణ్య ఆంజనేయులు వార్డు సభ్యులు నర్సింలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు కొనుగోలుదారులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో ప్రజల ఇబ్బందులు తొలగించాలి

### - సబ్ కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి వినతి

బైంసా :సెప్టెంబర్ 03:విజన్ ఆంధ్ర, బైంసా: ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి బైంసా డివిజన్ సబ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వయోవృద్ధులు, నోటీసులు అందుకున్న వారు బీఎల్ఓల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నందున, బీఎల్ఓలను వారి ఇళ్లకు పంపించి ధ్రువపత్రాల పరిశీలన చేపట్టాలని కోరారు. కుటుంబ సభ్యుల ద్వారా ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అక్షర దోషాలు, చిన్న అక్షరాల పొరపాట్ల కారణంగా దరఖాస్తులను తిరస్కరించకుండా సరిదిద్దుకునే అవకాశం ఇవ్వాలని, 16 రకాల ధ్రువపత్రాలు లేని వారికి తహసీల్దార్ ధ్రువీకరణ పత్రం ఆధారంగా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. నిర్ణీత తేదీలో నమోదు చేసుకోలేని వారికి మరుసటి రోజు అవకాశం ఇవ్వడంతో పాటు, నోటీసులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం బైంసా పట్టణంలోని పోలింగ్



స్టేషన్ నంబర్ 148, బంగలగల్లీలో బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విఠల్‌రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం.డి. ఫారుక్ అహ్మద్, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ జెడ్పీటీసీ ఉత్తమ్ భలేరావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.డి. అల, ఫరూక్, గంగాధర్, లాల తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజులు గడిచిన ఉద్యోగులకు ఇచ్చిన హామీలను పట్టించుకోరా?

### - బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్

హుస్నాబాద్ (విజన్ ఆంధ్ర)సెప్టెంబర్ 3 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న సీపీఎస్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమును అమల్లోకి తెస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్నారని,తీరా ఇప్పుడు మౌనం వహిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ధరలు అదుపు చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 6డిఏలు విడుదల చేయాలని ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ ను అమలు చేయాలని రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే వారి యొక్క న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.వెంటనే




అమలు చేయాలని బిఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఉద్యోగులకు ఉపాధ్యాయులకు మా పార్టీ అండగా ఉంటుందని, బీఎస్పీ పార్టీ ఉద్యోగుల ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే దాకా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల రాజు, సుధాకర్,శరత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప్ వ్యాలీ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ముధోల్ :సెప్టెంబర్ 03:విజన్ ఆంధ్ర : సంకల్ప్ వ్యాలీ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలతో అలరించారు. చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో భక్తి, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.




# ఎస్ఐఆర్ నోటీసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

- అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి
- ఆధారాల పరిశీలన తర్వాతే తదుపరి చర్యలు
- పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని

**అధికారులకు సీఈఓ ఆదేశం**

దుండిగల్, సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026లో భాగంగా జారీ చేసిన నోటీసులపై హియరింగ్, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి, అర్హత కలిగిన ప్రతి ఓటరును ఖచ్చితంగా నిర్ధారించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. నిబంధనల మేరకు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గురువారం ఎస్ఐఆర్-2026 హియరింగ్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరితో కలిసి పరిశీలించారు. తొలుత వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లుతో





కలిసి ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు. అనంతరం కీసర మండలం నర్సంపల్లి, మేడ్చల్ మండలం మునీరాబాద్, దుండిగల్ మండలం దొమ్మరపోచంపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్ల గుర్తింపు, ఎన్నికల సంఘం నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయిలో అందిస్తున్న సహాయం, రికార్డుల పరిశీలన, ధ్రువీకరణ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మ్యాపింగ్ జరగని ఓటర్లు, ఓటరు కార్డుల్లోని వ్యత్యాసాలు (అనామలీస్) వంటి కేటగిరీలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల ధ్రువీకరణను పకడ్బందీగా చేపట్టాలని సీఈఓ సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు హియరింగ్‌కు హాజరైనప్పుడు వారి వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను పూర్తిగా ధ్రువీకరించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, మొత్తం ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు వెంకట రెడ్డి, శ్యామ్ సుందర్, ఏఈఆర్ఓలు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సౌకర్యాల కోసం కృషి చేస్తా

**- కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్**

**- ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్లు అందజేత..**

చేవెళ్ల, సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల సౌకర్యాల కోసం తనవంతు సహకారం అందిస్తూ, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని రామన్నగూడ వార్డు కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ దామరగిద్దలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు గురువారం ఆయన సొంత నిధులతో ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఫ్యాన్లను సమకూర్చినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతుగా సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని అవసరాలను గుర్తిస్తానన్నారు. పాఠశాలలో సౌకర్యాలు మెరుగుపడితే విద్యార్థులకు చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో నేతలు రాంబాబు, శ్రీకాంత్, మహేందర్‌రాజు, రఘు, ఉపాధ్యాయులు సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24 మందికి క్వార్టర్ల కేటాయింపు

మందమర్రి,సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర) : సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఎస్.సి.డబ్ల్యు.ఏ కార్మికులకు సీనియారిటీ ప్రకారం 24 క్వార్టర్లు కేటాయించినట్లు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్ తెలిపారు. గురువారం స్థానిక సీఈఆర్ క్లబ్ వేదికగా క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. 105 క్వార్టర్లకు గాను 88 మంది దరఖాస్తు చేసుకోగా 24 మందికి కేటాయించినట్లు చెప్పారు. పర్సనల్ డిపార్ట్మెంట్ ఓఎస్ రాయలింగు,మేనేజ్మెంట్ ట్రెనీ సివిల్ వీణ పాల్గొన్నారు.



## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**- సర్పంచ్ కావలి లక్ష్మీప్రసన్న శేఖర్**

**- తల్లారం పాఠశాల విద్యార్థులకు బెల్టులు, టైలు పంపిణీ**

చేవెళ్ల, సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తల్లారం గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మీప్రసన్న శేఖర్ ఆకాంక్షించారు. చేవెళ్ల మండల పరిధిలోని తల్లారం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం గ్రామ వార్డు సభ్యురాలు ఉషారాణి ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన బెల్టులు, టైలను సర్పంచ్ కావలి లక్ష్మీప్రసన్న శేఖర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థుల చదువుతో పాటు క్రమశిక్షణకు పాఠశాల వాతావరణం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు గ్రామపంచాయతీ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోషన్, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, ప్రీ ప్రైమరీ టీచర్ వసీమ, ఆయా వరలక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికురాలు యాదమ్మ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రంజిత్, గ్రామస్తులు రాజు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల విజయోత్సవ ర్యాలీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 3 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మల్లె చెట్టు చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, కార్యకర్తలు పెద్ద ఎత్తున కళాకారుల నృత్యాలచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేండ్ల పాలన రాష్ట్రం అప్పుల పాలు అయిందని వెన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో గతంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోందని తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులతోపాటు క్రీడలు, యోగాసనాలకు సంబంధించిన విగ్రహాల ఏర్పాటుతో పట్టణానికి కొత్త రూపు వస్తోందన్నారు. కోహెడలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, హుస్నాబాద్ లో ఎస్.యూ.ఇంజినీరింగ్ కాలేజీ, జిల్లెల్లగడ్డ అర్బన్ పార్క్, కిషన్ నగర్ ఏటీసీ సెంటర్, అక్కన్నపేట లో ఇండస్ట్రియల్ పార్క్ వంటి ప్రాజెక్టులు నియోజకవర్గ భవిష్యత్ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఓపెన్ జిమ్‌లు, రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. విద్య, పరిశ్రమలు, పర్యాటకం, క్రీడలు, మౌలిక వసతుల పరంగా



హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేయడమే మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష్యమన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనలో కనిపిస్తున్న అభివృద్ధి మార్పులు ప్రారంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి హుస్నాబాద్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పురపాలక చైర్ పర్సన్ దండి లక్ష్మి,వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు,కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు వల్లపల్లి వెంకటరమణ,వెన్న రాజు, పట్టణ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి...

**సర్పంచ్లు, కౌన్సిలర్లు, గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలి..**

**పోలీస్ కమిషనర్ వెల్లడి..**

బోధన్, సెప్టెంబర్03 (విజన్ ఆంధ్ర) : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో గురువారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై గణేష్ ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై శాంతి కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన సోదరభావంతో కూడిన శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన




శబ్ద పరిమితులు, సమయ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ముందుగా నిర్ణయించిన మార్గాలు, సమయాలను పాటించాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు, వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, వదంతులను నమ్మవద్దని, ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి మత సామరస్యాన్ని, శాంతిభద్రతలను కాపాడుతూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, బోధన్ ఎస్.హెచ్.ఓ వెంకటనారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, రుద్రూర్ సిఐ కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కోటగిరి ఎస్.ఐ శ్రీనివాస్, రెంజల్ ఎస్ఐ గంగాధర్, ఎడపల్లి ఎస్.ఐ రమ, వర్ని ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్, కౌన్సిలర్లు, సర్పంచులు, సార్వజనిక గణేష్ మండలి సభ్యులు, గణేష్ మండలి నిర్వాహకులు, ఆర్గనైజర్లు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాంగ్దల్--గైరాన్ తండా రోడ్డు పనుల పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

సిర్గాపూర్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 3 : వాంగ్దల్--గైరాన్ తండా రహదారి నిర్మాణ పనులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గురువారం స్వయంగా పరిశీలించారు. రూ. 1.90 కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న ఈ రహదారి పనుల నాణ్యతను తనిఖీ చేసి, ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మారుమూల తండాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. రహదారి సౌకర్యం కల్పించినందుకు గైరాన్ తండా ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి సాయిని ప్రసాద్ నేత చేయూత

జన్నారం,సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర) : పేదింటి ఆ డపడుచు వివాహానికి సాయిని ప్రసాద్ నేత చేయు తనిచ్చారు. జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన బిస్సుల రామన్న సరోజ దంప తుల కుమార్తె మానస వివాహం నిశ్చయం కాకా పేద కుటుంబానికి అర్థక సహాయం అందించాలన్న ఉద్దేశ్యంతో గురువారంరోజున అదే గ్రామానికి చెం దిన ఎస్సీటీ సంస్థ చైర్మన్,టిఎన్ఎంవిఎస్ ఓయు జెఎసి రాష్ట్ర అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ యువనా యకులు సాయిని ప్రసాద్ నేత వివాహ ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న వారికి తన వంతు చేయూత అందించడం సంతృప్తినిస్తుందని, ప్రజా ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని సేవా కా ర్యక్రమాలు నిర్వహించడానికి తమ సంస్థ ఎప్పు డూ సిద్ధంగా ఉం టుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆరే జ్యోతి శిరీష్ కుమార్, నేతకాని కుల సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు తాళ్లపల్లి రాజేశ్వర్, పాత్రికేయులు పూదరి సత్యనారాయణ, తాటి శ్రీనివాస్,ఎస్సీటీ సంస్థ సభ్యులు గట్టు బుజ్జన్న, దుర్గ వినోద్,సాయిని సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# రూ.54 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం..

చేవెళ్ల సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 15, 16 వార్డుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకటరెడ్డి తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక చొరవతో నగర అభివృద్ధి నిధుల నుంచి రూ. 54 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు గురువారం ఆమె శ్రీకారం చుట్టారు. చేవెళ్ల మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజఆగిరెడ్డి ఆధ్వర్యంలో 15, 16 వార్డుల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సమతవెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి అవసరమైన చోట మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. రోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తయ్యేలా అధికారులు, సంబంధిత సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు.

అభివృద్ధి పనుల ద్వారా స్థానిక ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు. వార్డుల సమగ్ర అభివృద్ధికి



ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు మంగలి కళ్యాణియాదగిరి, పెద్దోళ్ల దయాకర్, కరికే మీనాక్షిసత్యనారాయణ, ముడవత్ కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్, సోలిపురం రుచిత బలవంత్ రెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, బక్కరెడ్డి మాధవి యాదిరెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, కురువ మంగమ్మమల్లేష్, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, డప్పు సువర్ణ, దూత మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, కో.ఆప్షన్ సభ్యులు, బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, ఫరీన్ ఖదీర్ పాష, చాన్ పాషా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ...

బోధన్, సెప్టెంబర్03 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గురువారం బోధన్ పట్టణంలోని 25వ వార్డులో లబ్ధిదారుల ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హత పొందిన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు. సొంతింటి కలను సాకారం చేసుకునే దిశగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆత్మగౌరవంతో సొంతింటిని నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంకు దామోదర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాషా మోయునుద్దీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నవరం విష్ణువర్ధన్



రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తల్లారి నవీన్, కౌన్సిలర్ జహీర్ ఉద్దీన్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే ప్రత్యేక వైద్యం!

- శాపూర్‌నగర్ యూపీహెచ్‌సీని పాలిక్లినిక్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు
- ఏర్పాట్లను పరిశీలించిన డీఎంహెచ్ఓ డా. కె. ఆనంద్
- టీబీ రోగులకు నిక్షయ్ పోషణ్ సాయం సకాలంలో అందేలా ఆదేశం
- మౌలిక వసతులు, వైద్య పరికరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచన



శాపూర్‌నగర్, సెప్టెంబరు 3 (విజన్ ఆంధ్ర): పట్టణ ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను దశలవారీగా పాలిక్లినిక్‌లుగా అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ తెలిపారు. ఇందులో భాగంగా శాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఆయన సందర్శించి పాలిక్లినిక్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పాలిక్లినిక్‌లో అందుబాటులోకి రానున్న ప్రత్యేక వైద్య సేవలు, మౌలిక వసతులు, సేవల నిర్వహణ విధానంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాంతాల జనాభా, భౌగోళిక పరిస్థితులు, ప్రజల వైద్య అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను వారంలో నిర్ణీత రోజుల్లో ఔట్‌పేషెంట్ విధానంలో అందించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫరల్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు.

పనులు వేగవంతం చేయాలి

శాపూర్‌నగర్ యూపీహెచ్‌సీలో పెండింగ్‌లో ఉన్న సివిల్ రిపేర్స్, రీనోవేషన్, ఇతర చిన్నపాటి మరమ్మతు పనుల పురోగతిని డా. ఆనంద్ పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని విభాగాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలిక్లినిక్‌ను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర కార్యాలయం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పాలిక్లినిక్ యూనిఫామ్ బ్రాండింగ్, కలర్ కోడింగ్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. అవసరమైన వైద్య పరికరాలు, ఫర్నిచర్‌ను సమకూర్చడంతో పాటు వాటి సరఫరా, ఏర్పాటు పూర్తయి వినియోగానికి సిద్ధంగా ఉన్నాయో లేదో నిర్ధారించాలని ఆదేశించారు.

టీబీ రోగులకు సాయం సకాలంలో అందాలి

యూపీహెచ్‌సీలో అమలవుతున్న టీబీ కార్యక్రమాన్ని కూడా డా. ఆనంద్ సమీక్షించారు. టీబీ నిర్ధారణ అయిన రోగులకు నిక్షయ్ పోషణ్ యోజన కింద అందే ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన టీబీ రోగుల బ్యాంకు ఖాతా, ఆధార్ వివరాలను సేకరించి ధ్రువీకరించే ప్రక్రియను వేగవంతం చేసి జిల్లా కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. వివరాల్లో లోపాల కారణంగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం ఆలస్యం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

హెచ్ఐవీ కేసులపైనా సమీక్ష

హెచ్ఐవీ కేసుల నిర్వహణపై కూడా డా. ఆనంద్ సమీక్ష నిర్వహించారు. సంబంధిత రోగులకు అవసరమైన వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

గర్భిణీ ఆరోగ్యంపై ఆరా

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీని డా. ఆనంద్ స్వయంగా పరిశీలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలు, అవసరమైన వైద్య సహాయంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు అవసరమైన ప్రత్యేక వైద్య సేవలను ప్రజలకు సమీపంలోనే అందించేలా పాలిక్లినిక్‌ల అభివృద్ధి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డా. కె. ఆనంద్ అధికారులకు సూచించారు.



## రబీంద్ర ప్లే స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో చిన్నారుల సందడి

ముథోల్ : సెప్టెంబర్ 3: విజన్ ఆంధ్ర : రబీంద్ర ప్లే స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. విద్యా ర్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని శ్రీకృష్ణుడి బాల్య ఘట్టాలను, కృష్ణలీలలను ప్రదర్శించారు. చిన్నారుల నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉట్టి కొట్టే కార్యక్ర మంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ మాట్లాడుతూ.. కృష్ణాష్టమి పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేయడంతో పాటు, భారతీయసంస్కృతి.సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నారుల ఉత్సాహం, ప్రతిభను అభినందించారు. ప్లై స్కూల్ ఇంచార్జి హేమ. ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులుపాల్గొన్నారు.

## కార్యదర్శి హుస్సేన్ నాయక్ ను బంజార సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగ్లావాత్ బాపూరావు కు సన్మానం




ఆదిలాబాద్, సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర ): ఆదిలాబాద్ జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శిగా బి. హుస్సేన్ నాయక్ నియామితులై బాధ్యతలు స్వీకరించరు. గతంలో ప్రిన్సిపాల్ జూనిర్ సివిల్ జడ్జిగా సేవలందించిన అయన పదోన్నతిలపై ఈ బాధ్యతలు చేపట్టారు లీగల్ ఎయిడ్ డిఫేన్స్ కౌన్సిలర్ సభ్యులు బి. హుస్సేన్ నాయక్ ను కలిసి శాలువతో సన్మానం చేసిన అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో న్యాయవాది షేక్ మనుసుర్. బంజార సేవాలాల్ సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గుగ్లావాత్. బాపూరావు. ట్రైబల్ జనరలిస్ట్ ప్రచార కార్యదర్శి నాందేవ్ రాథోడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు

# ఆరు గ్యారెంటీల అమలులో కాలయాపన..

**- యూరియా కొరతతో రైతన్నకు కష్టాలు..**

**- ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్**

**- ఆలూర్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన**

చేవెళ్ల, సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర) : ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ సర్కార్ కాలయాపన చేస్తోందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి దేశమల్ల ఆంజనేయులు అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రదర్శిస్తూ ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. వ్యవసాయ విధ్వంసం, యూరియా కొరత, విద్యుత్ కోతలు, సాగునీటి రంగం తదితర అంశాలపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పంటల సాగు సమయంలో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎరువుల కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మరోవైపు విద్యుత్ కోతలతో పంటలకు సకాలంలో నీరందక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి వనరుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటోందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా రోజుకో మాట చెబుతూ కాలయాపన చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రామాగౌడ్, ఆలూర్ ఉప సర్పంచ్ వెంకటేష్, ముడిమ్యాల్ పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, సర్పంచ్‌లు మల్లారెడ్డి, లక్ష్మీప్రసన్న శేఖర్, నరహరిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు శేరి శివారెడ్డి, సులోచనా అంజన్‌గౌడ్, ఎన్ను జంగారెడ్డి, మైనార్టీ నాయకుడు మహ్మద్ జాహెద్, ఆలూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు డప్పు చందు, మల్లేష్, తలారి యాదయ్య, బేగరి అనిల్, నర్సింలు, సుదర్శన్, పాండు, విజయ భాస్కర్‌రెడ్డి, దండు సత్యం, గోనె రాహుల్‌రెడ్డి, పూలపల్లి పృథ్వీరాజ్, ఆసిఫ్, డాక్టర్ శ్రీనివాస్, సిద్ధి బాలు, అత్తెల్లి భాస్కర్ రెడ్డి, ఎల్లన్న, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా బీఆర్ఎస్...

**- కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు...**

**మాజీ ఎమ్మెల్యే షకీల్..**



బోధన్, సెప్టెంబర్ 03(విజన్ ఆంధ్ర) : అన్నదాతలకు అండగా కేసీఆర్ నేత్రుత్వంలోని బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు తప్పట్లేదని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ పేర్కొన్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తూ గురువారం బోధన్ నియోజకవర్గం నవీపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర రైతులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షకీల్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో రైతులకు అందించిన సంక్షేమ పథకాలు, సేవలను గుర్తుచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఆయన తప్పుబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి 18 గంటల ఉచిత విద్యుత్ అందిస్తే, నేటి కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలు, లోవోల్టేజ్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల సంక్షేమం కోసం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రుణమాఫీ, రైతు భరోసా అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, బోధన్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు. ?కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లనే వ్యవసాయ రంగం మళ్లీ సంక్షోభంలోకి వెళ్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ గంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్

**- రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి**

**- గౌరవెల్లి ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్లక్ష్యం అపాలి**

**- మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ సెప్టెంబర్ 3 : రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి అన్నదాతలకు న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా గురువారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రైతులతో కలిసి రైతు సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగ పరిస్థితులు, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై విస్తృతంగా చర్చించారు.



రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతు కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని సతీష్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయడం సరికాదని, రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అన్నదాతలను విస్మరిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.రైతు భరోసా హామీని పూర్తిగా అమలు చేయాలి.రుణమాఫీ అందని అర్హులైన రైతులందరికీ న్యాయం చేయాలని అన్నారు. బ్యాంకుల చుట్టూ తిరుగుతూ రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.యూరియా, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు.వ్యవసాయ భూములు 22ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో రైతులు తమ భూములను విక్రయించుకోలేక, రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**- గౌరవెల్లి ప్రాజెక్టుపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఆపాలి**

హుస్నాబాద్ నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలకు ఎంతో కీలకమైన గౌరవెల్లి ప్రాజెక్టు దాదాపు 99 శాతం పనులు పూర్తయ్యే స్థాయికి వచ్చినప్పటికీ, మిగిలిన పనులను పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించడంలో ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లి దాదాపు పూర్తి స్థాయికి తీసుకువచ్చామని, ఇప్పుడు మిగిలిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టును రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టును గాలికి వదిలేయకుండా వెంటనే మిగిలిన పనులు పూర్తి చేసి హుస్నాబాద్ నియోజకవర్గ రైతుల పొలాలకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేయాలన్నారు.రైతులు పండించిన పంటలకు సరైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు.అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలన్నారు.రైతు సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.ఈ రైతు సదస్సులో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన రైతులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నోటీసుల జారీ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ...



?బోధన్, సెప్టెంబర్ 03(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల 48వ పోలింగ్ బూత్ కేంద్రంలో చేపడుతున్న నోటీసుల జారీ ప్రక్రియ, నమోదైన విచారణల పరిష్కార పురోగతిని ఆర్డీఓ, ఈఆర్ఓ విజయకుమారి పరిశీలించారు. అదేవిధంగా ప్రత్యేక సమగ్ర సవరణ వెరిఫికేషన్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.? ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా డేటా అప్‌లోడింగ్ ప్రక్రియను నిర్దేశిత కాలపరిమితిలోగా, ఎలాంటి తప్పులు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆమె ఆదేశించారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని, పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసు సిబ్బందితో సమానం...

**- సైబర్ నేరాల, డ్రగ్స్ నియంత్రణలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

**సీపీ సాయి చైతన్య..**



బోధన్, సెప్టెంబర్ 03(విజన్ ఆంధ్ర) : బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 15 సీసీ కెమెరాలను నిజామాబాద్ సీపీ పి.సాయి చైతన్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని, ఒక్క సీసీ కెమెరా అనేది 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని, నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని,ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు. గ్రామంలో 15 కెమెరాలు పెట్టి సహకరించిన శాలిమర్ హచరీస్ ను పోలీస్ కమీషనర్ అభినందించారు. ఈ సందర్భంగా గ్రామాలలో డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాల పట్ల అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అన్నీ రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎ.సి.పి. శ్రీనివాస్, రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్.ఐ రాజశేఖర్, గ్రామ సర్పంచ్ రచన, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాలయంలో ఘనంగా చిన్నారుల కృష్ణాష్టమి వేడుకలు

నేరేడుచర్ల సెప్టెంబర్ 03 విజన్ ఆంధ్ర : ప్రగతి విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ప్రగతి విద్యాలయంలో అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు ఈ కృష్ణాష్టమి కార్యక్రమంలో ప్రగతి విద్యార్థినీ విద్యార్థులు రాధాకృష్ణుల వేషాధరణలో సందడి చేశారు. అనంతరం కృష్ణాష్టమి పండుగ లో భాగంగా ఉట్ల పండుగని విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారి కృష్ణులు పోటీ పడి మరి కొట్టే సన్నివేశం ఎంతో ఆసక్తి గా కొనసాగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొని సంతోషంతో ఆనందకేళీలతో గడిపారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని ప్రగతి విద్యాలయ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ కొప్పుల రంగారెడ్డి మరియు కొప్పుల భాస్కర్ రెడ్డి సార్ ప్రారంభించి అధ్యాపక బృందం చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కూడా పాల్గొని వారి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రగతి తల్లిదండ్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ కదం.. భారీ బైక్ ర్యాలీ

–1000 రోజుల ప్రజా పాలనకు మద్దతుగా 10 కి.మీ. మేర ప్రదర్శన
– ఆరు గ్యారంటీలు.. సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన
– భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



జగద్గిరిగుట్ట సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజా పాలనకు మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఐడీపీఎల్ చౌరస్తా నుంచి గాంధీనగర్ వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర సాగిన ఈ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

**అభివృద్ధి.. సంక్షేమంపై ప్రచారం**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ద్విచక్ర వాహనాలపై పార్టీ జెండాలతో నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

**నాయకులు, కార్యకర్తల సందడి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ కొనసాగిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ నినాదాలతో సందడి నెలకొంది.

**కార్యకర్తలకు కావలి చంద్రయ్య కృతజ్ఞతలు**

బైక్ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి సీనియర్ నాయకుడు, డివిజన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, అభిమానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కావలి చంద్రయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ నేతల స్పందన

**- అభివృద్ధి, సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధం: ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్**

**- ఉనికికోసమే బి ఆర్ఎస్ నాయకుల నిరసనలు**

**- ప్రతిపక్ష నాయకునిగా విఫలమైన కేసీఆర్**

**- పదవికి రాజీనామా చేయాలి**

కడ్తల్ సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ నేతలు స్పందించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సానుకూలత ఉందని టీపీసీసీ సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఆమనగల్లు మార్కెట్ యార్డులో కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రజా సమస్యలపై మరింత చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు, ప్రజా సమస్యలపై ప్రతిపక్షం పాత్ర



వంటి అంశాలపై బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి సహకారం అందిస్తున్నారని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధిపై రాజకీయ విమర్శలకంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధిపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండటం సహజమేనని, అయితే వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మార్కెట్ డైరెక్టర్ పసుపుల శ్రీశైలం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, ఆదివాసి రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, జిల్లా మండల నాయకులు కాలే మల్లయ్య, గాజుల శ్రీనివాస్ ,ఫరీద్ ,ప్రసాద్, కరీం, దేవిడ్, రమేష్, తిరుపతి, మహేష్, రాజేందర్, బాలు ,శ్రీను నాయక్, శ్రీ పాల్, కొండల్ రెడ్డి, నాజర్, అలీమ్, మహేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ మండప నిర్వాహకులతో నేడు అట్లాస్ ఫంక్షన్ హాల్‌లో

# పోలీసుల సమావేశం



- వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై సూచనలు

చేవెళ్ల, సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర): వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న మండప నిర్వాహకులతో శుక్రవారం సమావేశం నిర్వహించనున్నట్లు చేవెళ్ల సీఐ కట్టా నరేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 4న సాయంత్రం 4 గంటలకు చేవెళ్ల మున్సిపల్ పరిధి ఇబ్రహీంపల్లి గేట్ సమీపంలోని అట్లాస్ ఫంక్షన్‌హాల్‌లో ఈ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు, వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా ఏర్పాట్లు, తదితర అంశాలను వివరించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులందరూ తప్పనిసరిగా సమావేశానికి హాజరై పోలీసులకు సహకరించాలని కోరారు.

### నాగభూషణ విద్యాలయంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

బాసర, సెప్టెంబర్ 3:విజన్ ఆంధ్ర. బాసరలోని నాగభూషణ విద్యాలయంలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాలలో కృష్ణాష్టమి విశిష్టతను వివరించి, విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బాబురావు, ఇంచార్జీ ప్రిన్సిపల్ సులోచన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మల్లూర్ లో కాంగ్రెస్ 1000 రోజుల పాలనకు ఘన సంబరాలు

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు..
- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకుల వెల్లడి

మల్లూర్, సెప్టెంబర్ 03 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మల్లూర్ రావు మండలం తాడిచర్లలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, రైతు సంక్షేమం, యువతకు అవకాశాల కల్పనే లక్ష్యాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. 1000 రోజుల పాలనతో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. తాడిచర్లలో కాంగ్రెస్ శ్రేణుల్లో 1000 రోజుల పాలన వేడుకలు నూతన ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మండల మాజీ అధ్యక్షులు బడితల రాజయ్య, మల్లూర్ రావు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు, సర్పంచ్ కొండ రాజమ్మ, సర్పంచ్ బండి స్వామి, సర్పంచ్ మేకల రాజయ్య, సర్పంచ్ అబ్బినేని లింగస్వామి, సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, సర్పంచ్ బెల్లంకొండ జోష్న, సరీన్ రావు, సర్పంచ్ జాడి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింగరావు, జిల్లా కార్యదర్శి ఇందారపు చంద్రయ్య, జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజ్మీర జంపయ్యతో పాటు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ అధ్యక్షులు, మహిళా విభాగం కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# "హామీలు 420.. రైతుకు మిగిలింది గోస!"

హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర: రైతుల కన్నీటి గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల దగా పాలనలో రైతులను ఇచ్చిన హామీలతో మోసం చేసిందని ఆయన మండిపడ్డారు.

గురువారం దామెర మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాలువ నుంచి నడికుడ శివారు వరకు రైతులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో భారీ ర్యాలీ చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీలపై నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ ఏమైందని, రైతుభరోసా కింద ఇస్తామన్న రూ.15 వేలు ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రైతుబంధును సీరియల్‌లా సాగదీస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కౌలు రైతులకు ఇస్తామన్న రూ.12 వేల భరోసా, వరి పంటకు ప్రకటించిన రూ.500 బోనస్, రైతుబీమా హామీల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఇబ్బందులు పడుతూ, చెప్పులు లైన్లో పెట్టుకునే దుస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై పోలీసులతో లాఠీచార్జీలు చేయించడం దారుణమన్నారు.

"రైతు ఓటు కోసం హామీలు ఇవ్వడం కాదు.. రైతు పొలంలో పంట పండే వరకు ప్రభుత్వం అండగా నిలవాలి. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, పెట్టుబడికి భరోసా, కష్టకాలంలో బీమా, అప్పుల్లో ఉన్నప్పుడు రుణమాఫీ.. ఇవే రైతుకు కావాల్సిన నిజమైన భరోసా" అని చల్లా ధర్మారెడ్డి అన్నారు.

బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ పాలనలో రైతు రాజులా బతికితే.. నేడు రేవంత్ రెడ్డి పాలనలో యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. రైతును మోసం చేయడం అంటే ఒక వ్యక్తిని మాత్రమే కాదు.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన రైతు కుటుంబాన్ని మోసం చేయడమేనన్నారు.

"రైతు చేతిలో నాగలి ఉండాలి.. కాంగ్రెస్ హామీల చీటీ కాదు. రైతు ఓట్లతో అధికారంలోకి వచ్చి రైతులనే మోసం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు" అని హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి హామీలకు లెక్క లేదని, అమలుకు దిక్కు లేదని, రైతు సమస్యలకు పరిష్కారం లేదని చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. రైతుల కన్నీటికి సమాధానం చెప్పే రోజు వస్తుందని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి లెక్క చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

- సంక్షేమము పథకాలే మన ఆయుధం
- ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ప్రజల ఆశీర్వాదం..
- కాంగ్రెస్ ప్రభుత్వానికి 1000 రోజుల విజయపథం

హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర : చారిత్రాత్మక పరకాల పట్టణానికి పూర్వ వైభవాన్ని తీసుకువస్తా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది . 10 సంవత్సరాల దుర్మార్గపు బిఆర్ఎస్ పాలనను ప్రజలు మర్చిపోవద్దు తెలంగాణ సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది .అభివృద్ధి పేరుతో దోచుకున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి చరిత్రను ప్రజలు మర్చిపోలేదు. టి పి సి సి మరియు డిసిసి ఆదేశములతో పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం అక్కడి నుండి శ్రీ కుంకుమేశ్వర దేవస్థానం నుండి వెల్లంపల్లి రోడ్డు, ఆర్టీసి బస్టాండ్ మీదుగా హుజురాబాద్ రోడ్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో సెప్టెంబర్ 1వ తేదీ నాటికి విజయవంతంగా 1000 రోజులు మైలురాయిని కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకుందని అన్నారు.మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రూ 2 లక్షల వరకు రుణ విముక్తి చేసామన్నారు. రైతు భరోసా కింద రూ 36వేల కోట్లపైగా పెట్టుబడి సాయం అందించామని అన్నారు.500రూ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు,72వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, 15.46 లక్షల కొత్త రేషన్ కార్డులను జారీ చేసామన్నారు. స్కూల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు, పార్టీలకు అతీతంగా సీఎంఆర్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నమని అన్నారు.స్వర్గీయ డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఆనాడు రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తే నేడు మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,పరకాల పట్టణాన్ని ఒక ప్రత్యేకమైన డి పి ఆర్ వ్యవస్థతో మంచినీటి వ్యవస్థ, సిసి రోడ్, డ్రైనేజ్ వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు .పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని,ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.తెలంగాణ సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారన్నారు.మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి నీవు ప్రజా ప్రతినిధిగా పనికిరావు,వ్యాపారవేత్త పనికి వస్తావు,అభివృద్ధి ముసుగులో అందినంత దోచుకుతున్నావ్, చల్లా ఇన్నా పేరుతో ప్రజాధనాన్ని దోచుకుతున్నావు అని, తక్కువ ధరలకు భూములు కొని ప్రభుత్వ సొమ్ముతో రోడ్డు వేసి ఎక్కువ ధరలకు అమ్ముకున్న చరిత్ర నీదని విమర్శించారు.





# ఆస్పత్రి నుంచి రాగానే పోలీసుల దాడి..

## -బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

## - మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర : నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన ఆల్లె సందీప్‌పై పోలీసులు దాడి చేయడం దారుణమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. కుటుంబ సభ్యుల మధ్య జరిగిన గొడవలో గాయపడిన సందీప్ ఆస్పత్రిలో చికిత్స అనంతరం గురువారం గ్రామానికి రాగా, పరకాల పోలీసులు అతడిని ప్రశ్నించి తీవ్రంగా కొట్టారని పేర్కొన్నారు. పోలీసుల దాడిలో మళ్లీ గాయపడిన సందీప్‌ను పోలీసులే పరకాల ఏరియా ఆసుపత్రిలో ఆస్పత్రిలో చేర్పించారని తెలిపారు.

ఘటనపై వరంగల్ సీపీ సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. సందీప్‌కు మెరుగైన వైద్యం అందించి న్యాయం చేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో అమలైన 'ఫ్రెండ్లీ పోలీసింగ్'కు భిన్నంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసుల వ్యవహారశైలి మారిందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఐఈడీ పేలుడు లో మృతి చెందిన మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

## -కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ

వెంకటాపురం-నూగూరు, సెప్టెంబర్0 3, ( విజన్ ఆంధ్ర) వెంకటాపురం మండల పరిధిలోని నూగూరు గ్రామానికి చెందిన మడకం నాగేశ్వరరావు కర్రిగుట్టల సమీపంలో బుధవారం జరిగిన విషాదకర ఐఈడీ బాంబు పేలుడు ఘటనలో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం పరామర్శించారు. వెదురు బొంగుల కోసం అడవికి వెళ్లిన సమయంలో ఐఈడీ పేలడంతో నాగేశ్వరరావు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వెంకటాపురం మండలంలోని నూగూరుకు చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి, వారికి మనోధైర్యం కల్పించారు. ఐఈడీ బాంబు పేలుడు ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్పై కే. తిరుపతిరావు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,



ఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెం సాయి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనపనేని వెంకటేశ్వర్లు, మన్యం సునిల్, నేతలు బి. వేణు, కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం శివ, శ్రీరాముల రమేష్, నాయకులు గుండమళ్ల కిరణ్, నూగూరు సర్పంచ్ ఇంద్ల శ్రీనివాసరావు, ఏఎన్ఎస్ ఆదివాసి సంఘం నాయకులు కే. నరసింహమూర్తి, ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఎంఆర్ఓ తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీకి సంబంధించిన . డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దరఖాస్తులు ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తు వచ్చాయి వాటి పరిశీలన ప్రక్రియ ఏ దశలో ఉందనే వివరాలపై ఎమ్మెల్యే మండల అధికారులను హార తీశారు లబ్దిదారుల ఎంపిక అర్హులైన నిరుపేద పారదర్శక పద్ధతిలో లబ్దిదారులకు ఎంపిక ఎలా నిర్వహించాలో అధికారులను అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు దరఖాస్తులు స్వీకరించే సమయంలో లేదా ప్రభుత్వ కార్యాలయంలో చుట్టూ తిరిగే విషయంలో సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం



కలిగించరాదని సూచించారు.

# బిఆర్ఎస్ మూడో రోజు ఆందోళనతో దద్దరిల్లిన ఆర్మూర్

## - ప్రజలకు బాకీ పడిన కాంగ్రెస్ ప్రభుత్వం

## వెయ్యి రోజుల రోత పాలనపై కదం తొక్కిన

## గులాబీ సేన..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 3 ( విజన్ ఆంధ్ర): అరచేతిలో స్వర్గం చూపిస్తూ కల్లబొల్లి కబుర్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓటేసిన పాపానికి రైతులను కాటేసిందని బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు బాకీపడిన కాంగ్రెస్ లేకి ప్రభుత్వం వెయ్యి రోజుల రోత పాలన ఎండగడుతూ గులాబీ సేన కదం తొక్కడంతో మూడో రోజు కూడా ఆర్మూర్ ఆందోళనతో దద్దరిల్లింది వ్యవసాయ విద్యుత్ రంగా సంక్షోభం పై పెద్ద ఎత్తున రైతు సదస్సులు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం దూలతనాన్ని తేటతెల్లం చేశారు నంది పేట్ మండల కేంద్రంలో నుండి గుడి వద్ద వ్యవసాయం నీటిపారుదల రంగం విద్యుత్ యూరియా రైతు బీమా అంశాలపై నిర్వహించిన రైతు సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ అటకెక్కించిన కాంగ్రెస్ రైతు ద్రోహుల ప్రభుత్వమని క్లారిఫికేషన్ ఇచ్చిందన్నారు కాళేశ్వరం ప్రాజెక్ట్ పండబెట్టి తెలంగాణ భూములు ఎండబెట్టి రైతుల పుట్టగొట్టి న కాంగ్రెస్ ది రాక్షసి జాతి అని ఆయన తుయబట్టారు. కెసిఆర్ కట్టిన ప్రాజెక్టులపై కాంగ్రెస్ కక్ష తెలంగాణ రైతులకు శిక్ష అని ఆయన అభివర్ణించారు సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ విషం తెలంగాణ వ్యతిరేక కుట్రలో భాగమేనని ఆయన ఆరోపించారు రైతుబంధు రైతు బీమా పంటల కొనుగోలు బోనస్ లకు సమాధి చేశారని రైతు వంచనకు పునాది శేషారని జీవన్ రెడ్డి ధ్వజం ఎత్తారు రైతు రుణమాఫీ పెద్ద బోకర్స్ రేవంత్ సర్కార్ తీరుతో అన్నదాతలు ఆగమయ్యారని ఆయన



సాగు విస్తరణ కోటి 31 లక్షల ఎకరాలు కాగా 2022. 23 23 నాటికి అది రెండు కోట్ల 38 లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. పెరిగిన సాగు విస్తరణ కోటి ఏడు లక్షల ఎకరాలన్నారు 2014.15 నాటికి ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు మాత్రమే ఉండగా 2022.23 నాటికి రికార్డ్ స్థాయిలో సుమారు 3.00 కోట్ల టన్నులకు చేరిందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి కాంగ్రెస్ వచ్చే వరకు రూ.33 వేల కోట్లతో 722.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందన్నారు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేయడం నూతన ఎత్తిపోతల పథకాల వల్ల వచ్చిన సాగునీటి ద్వారా సాగు విస్తరణ పెరిగిందని ఆయన సృష్టించేశారు ప్రపంచంలోనే అతిపెద్ద కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామన్నారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా దక్షిణ తెలంగాణ లో 6 జిల్లాలోని మరో 12.30 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం లభించింది అన్నారు. రూ.5349 కోట్లతో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ వల్ల 8.93 టీఎంసీల సామర్థ్యంతో 15.05 లక్షల ఎకరాల ఆయకట్టు జరిగిందని ఆయన పేర్కొన్నారు సాగునీటి శిస్తు రద్దు చేసిన ఘనత కెసిఆర్ దే అన్నారు సాలిన దాదాపు రూ.10.500 కోట్లు భరిస్తూ రాష్ట్రంలోని రైతులందరికీ 24 గంటల ఉచిత విద్యుత్ రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి ఏడాదికి 10 వేల చొప్పున గత 11 విడు తలలో72 వేల 815 కోట్ల రైతు బీమా పథకం ద్వారా 1.11.320 మంది రైతు కుటుంబాలకు రూపాయలు 5.566 కోట్ల భీమా పరిహారం చెల్లింపు వంటివి, కెసిఆర్ ప్రభుత్వ అపూర్వ విజయానికి జీవన్ రెడ్డి అభిమానించారు.

విద్యుత్ సరఫరా ఉత్పత్తిలో ఘోర వైఫల్యం.

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో విద్యుత్ సరఫరా ఉత్పత్తిలో ఘోర వైఫల్యాలు చవి చూస్తున్నామని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జీవన్ రెడ్డి పోలీసులకు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు ఆర్మూర్ పట్టణంలో పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు కొందరు పోలీస్ అధికారులు పూర్తి గా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు తొత్తులుగా మారి వారి సేవలో తరిస్తున్నారని దుయ్యబట్టారు శ్రేణులపై వేధింపులు ప్రతిపక్షపాటికి చెందిన బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను పోలీసులు కావాలనే లక్ష్యంగా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని చట్టాన్ని ఏకపక్షంగా అమలు చేస్తున్నారని ఆశన్న గారి జీవన్ రెడ్డి తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు కాంగ్రెస్కు అమ్ముడుపోయిన పోలీస్ అధికారులకు అధికారుల జాబితాను పింక్ బుక్కులో ఎక్కిస్తున్నామని వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని అందరిని లెక్కలు తేలుస్తామని జీవన్ రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ విట్టల్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట



- ప్రజా సమస్యలు, హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి సెప్టెంబర్ 03 వలిగొండ (విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు, గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ, వెయ్యి రోజులు గడిచినా అమలు కాని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఎన్నికల గ్యారెంటీ ప్రకారం ఇవ్వాల్సిన కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ 12 అంశాలపై ముద్రించిన కార్డులను ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని, మహిళలకు నెలకు 2500 హామీ, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లో ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, విద్యార్థులకు స్కూటీ బాకీ, విద్యార్థులకు ఫీజు బకాయిలు, వరి పంటకు రూ 500 బోనస్, ఉపాధి కూలీలకు 24వేలు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ, విద్య భరోసా కార్డు ద్వారా విద్యార్థులకు రూ 5 లక్షల బాకీ పై ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలను ప్రజల ముందుంచి ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, శ్రీ మత్స్యగిరిగుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు జీవో విడుదల చేయాలి

వెంకటాపురం-,సెప్టెంబర్03 (విజన్ ఆంధ్ర): తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేయాలని, కార్మిక, రవాణా శాఖ మంత్రులు జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరపాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ఆగస్టు 27న రవాణా మంత్రి సమక్షంలో జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరిపి, సెప్టెంబర్ 1న కార్మిక శాఖ మంత్రితో కలిసి సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ, సెప్టెంబర్ 1 వచ్చి వెళ్లినా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీ నాయకులతో సమావేశం నిర్వహించలేదని పేర్కొన్నారు. మరో వారం రోజుల్లో సమావేశానికి పిలుస్తామని చెబుతూ కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ బీఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం వెంకటాపురం మండల కేంద్రము లో అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సంక్షేమ బోర్డు జీవో విడుదల చేయాలని, జేఏసీతో మంత్రులు చర్చలు జరపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మద్దుకూరు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి జల్లిగంపల లక్ష్మీపతి, కోశాధికారి బొల్లికొండ దేవేందర్, కమిటీ సభ్యులు చిట్యాల శ్రీను, జనగామ మోహన్బాబు, దిలీప్, కొమ్మనపల్లి రాజు, గజ్జూరు సత్యనారాయణ, కొడాలి సత్యం, ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడిచర్లలో - శ్రీ సాయి వాణి విద్యానికేతన్ శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మల్హర్, సెప్టెంబర్ 03 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్లలోని శ్రీ సాయి వాణి విద్యానికేతన్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు ఆధ్వర్యంలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, నాయకులు అర్ని ఉదయ్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపేట పాఠశాలలో కన్నుల పండువగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

జన్నారం, సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర) :కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడు కలు కన్నుల పండువగా జరిగాయి.జన్నారం మం డలంలోని కొత్తపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అ త్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించా రు.. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు ధరించిన శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలు అందరినీ ఎంత గానో ఆకట్టుకున్నాయి. ఈ సం దర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్కు మాట్లాడుతూ కేవ లం చదువు మాత్రమే కాకుండా ఇలాంటి సాంస్కృ తిక వేడుకల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉ న్న సృజ నాత్మకతను వెలికితీసేందుకు, వారిలో నైతిక విలు వలను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడ తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పండుగల విశిష్ట తను తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ వేడుకల విజయవంతం వెనుక ఉపాధ్యాయురా లు సౌందర్య ప్రత్యేక కృషి చేశారని. ఆమె పర్యవేక్ష ణలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని తెలిపా రు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఉ త్సాహంగా పాల్గొని చిన్నారులను అభినందించారు.



# కాంగ్రెస్ ప్రజా పాలన 1000 రోజుల దగాపై బిఆర్ఎస్ పార్టీ సమరభేరి



- వ్యవసాయ విధ్వంసం పై టేక్మాల్ లో రైతు సదస్సు
- రైతులకు తప్పని యూరియా కష్టాలు,కరెంటు కోతలు,అందని బోనస్
- ప్రజలకు న్యాయం జరిగేవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదు - మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- రైతు సదస్సులో పాల్గొన్నా రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

అందోల్ /మెదక్ సెప్టెంబర్ 03(విజన్ ఆంధ్ర ): తెలంగాణ రైతంగాన్ని దగా సేసిన రేవంత్ రెడ్డి సర్కార్ పై పోరు బాటను టేక్మాల్ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా వద్ద అందోల్ మాజీ చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ విధ్వంసం పై టేక్మాల్ లో రైతు సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు,మహిళలు, వికలాంగులు, నిరుద్యోగ యువత ప్రతి ఒక్కరు ప్రజా పాలన పేరిట రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన మోసాలను ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తూ వారు మాట్లాడారు.ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతు మహిళల ఆవేదన, రైతుల గోస, వికలాంగుల తిప్పలు అన్నింటిని గమనించి వారి తరపున బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుండి వాళ్ళ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కారం చేసే వరకు మనమందరం కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున పోరాటం చేయాలని నాయకులకు,కార్యకర్తలకు క్రాంతి కిరణ్ పిలుపునిచ్చారు.లేని పక్షంలో ప్రజలకు అండగా నిలిచి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు నిరంతర పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్ర సీనియర్ నాయకులు పట్లోళ్ళ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, రేవంత్ రెడ్డి పాలన గాడితప్పిందని,ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రేగోడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్,మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు,చౌదర్ పల్లి సర్పంచ్ సురేందర్,టేక్మాల్ మండల నాయకులు,అందోల్ నియోజకవర్గం వివిధ మండలాల అధ్యక్షులు, యువ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8న రెడ్ల నిరసన దీక్ష.. పోస్టర్ ఆవిష్కరణ

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 04: తెలంగాణ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో రెడ్డి జేఏసీ, ఐక్యవేదిక, రెడ్డి జాగృతి, రెడ్డి సంఘం తెలంగాణ సంయుక్తంగా సెప్టెంబర్ 8న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో నిర్వహించనున్న రెడ్ల నిరసన దీక్ష పోస్టర్ను బుధవారం పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా ఆవిష్కరించారు.రెడ్డి జాగృతి రాష్ట్ర ముఖ్య నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎసిరెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణ రెడ్డి సమక్షంలో చైర్మన్ దొడ్డ రామిరెడ్డి, అధ్యక్షుడు ఎసిరెడ్డి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, రెడ్డి సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, రూ.1,000 కోట్ల నిధులతో రెడ్డి కార్పొరేషన్ను వెంటనే ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాల స్థలాన్ని రద్దు చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించి అదే స్థలాన్ని రెడ్డి బంధువులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ లక్ష్యాల సాధన కోసం సెప్టెంబర్ 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో జరిగే నిరసన దీక్షకు తెలంగాణ వ్యాప్తంగా రెడ్డి సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, వంగూరి శరత్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, నర్సిరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు రెడ్డి, రామకృష్ణ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండించిన ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 04: నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేసిన దాడిలో ఆయన తల్లి నాగం శ్రీదేవి గాయపడిన విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు యశోద ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. శ్రీదేవి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దాడి ఘటనకు సంబంధించిన వివరాలను నాగం వర్షిత్ రెడ్డి నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. రాజకీయ విభేదాలు ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలని, కుటుంబ సభ్యులపై దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలకు స్థానం లేదని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులతో బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే కాంగ్రెస్‌కు సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, నాగం వర్షిత్ రెడ్డి కుటుంబంపై జరిగిన దాడి తీవ్రంగా ఖండించదగినదని అన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దాడులకు తావు ఉండకూడదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీదేవి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆకాంక్షించారు.



## హుస్నాబాద్ లో ఘనంగా తీజ్ ఉత్సవాలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని నాలుగో వార్డులో తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా బిక్య నాయక్ సమన్వయంతో జరిగిన ఈ వేడుకల్లో గిరిజన మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా తీజ్ ఉత్సవాలను నిర్వహించడం ద్వారా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ వేడుకలతో నాలుగో వార్డులో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వి.వి.రమణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నరాజు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గిరిజన నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బోరిగాం లో స్మార్ట్ రేషన్ కార్డు ల పంపిణీ




ముధోల్:సెప్టెంబర్ 03:విజన్ ఆంధ్ర: ముధోల్ మండలంలోని బోరిగం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కిష్టయ్య ఆధ్వర్యంలో
స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ..ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సులభత రం చేసేందుకు క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నారన్నారు. రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత పెంచడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రత ప్రయో జ నాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మజ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు

## కేసీఆర్ రాజీనామా చెయ్.. కాంగ్రెస్ నాయకుల ఘాటు వ్యాఖ్యలు

**-- ప్రధాన ప్రతిపక్ష నేతగా నువ్వెందుకు**

**-- వెయ్యి రోజుల్లో గంటైనా పేదలకు కేటాయించావా**



యాదాద్రి సెప్టెంబర్ 03 వలిగొండ (విజన్ ఆంధ్ర) దేశంలో ఎక్కడైనా ప్రభుత్వం వైఫల్యం చూస్తాం కానీ తెలంగాణలో ప్రతిపక్షం తన పాత్ర పోషించడంలో విఫలమైందని మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ప్రధాన ప్రతిపక్ష నేతగా,వెయ్యి రోజుల్లో గంటైనా పేదలకు కేటాయించావా అంటూ,కెసిఆర్ రాజీనామా చేయాలని నినాదాలతో ర్యాలీ తీశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తన బాధ్యతల్లో పూర్తిగా ఫెయిల్ అయ్యారన్నారు.ఆయన ఎమ్మెల్యేగా వెయ్యి రోజుల్లో కోటి పాతిక లక్షల రూపాయల జీతం తీసుకున్నారని, ఆయన భద్రత, ఇతర అవసరాలకు ప్రభుత్వం వెయ్యి రోజుల్లో రూ. 21 కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు. ఆయన ప్రజల సొమ్ము మెక్కి ఒక్క రోజైనా వారికోసం బయటకు రాలేదన్నారు.ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా విఫలమైన కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.వెయ్యి రోజులు మొఖం చాటేసిన ప్రతిపక్ష నేత దేశంలో ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు,ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు విధులకు రాకుంటే ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తారని,మరి వెయ్యి రోజులు రాని కేసీఆర్‌ను ఏం చేయాలని ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భూక్య బీమా నాయక్, శ్రీ మత్స్యగిరిగుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ తుమ్మల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు, స్థానిక ఉపసర్పంచ్ మల్ల మాధవి వెంకటేష్,ఆయా గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి, వంగాల అశోక్, పాలకూర వెంకటేశం,కాసుల వెంకన్న, ఎమ్మే లింగస్వామి, పాండు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గాయత్రి నగర్‌లో పోచమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న జనసేన నేత ప్రేమ కుమార్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 04: కూకట్‌పల్లి నియోజకవర్గం 254 గాయత్రి నగర్ డివిజన్‌లోని శ్రీ కనకదుర్గమ్మ నాగదేవత సహిత పోచమ్మ దేవాలయం తొలి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలలో జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, విజయలక్ష్మితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ దంపతులను సత్కరించగా, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పోలెబోయిన శ్రీనివాస్, ముంతాజ్, తుంగం శ్రీను, ప్రసన్నాంజనేయులు, రామారావు, వీరబాబు, పవన్, జల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర) 5 న ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఈరోజు మంచిర్యాల పట్టణం గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మరియు 12 వ డివిజన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజు సన్మానించారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉన్నత విద్య బోధించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులు చెప్పినవిధంగా నడుచుకొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్, కస్తూరి నాగరాజు, బుద్దారపు రాజమౌళి, పల్లి రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



# విద్యా సంస్థల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



## పందిళ్ళ గ్రామంలో బహిరంగ శౌచాలయాల నిర్మాణానికి భూమి పూజ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 3: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో గురువారం రోజున పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో బహిరంగ శౌచాలయాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎంపీడీవో సురేష్, ఎంపిఓ రమేష్, ఏపీవో పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ పందిల్ల గ్రామానికి ప్రతిరోజు పనుల నిమిత్తం వివిధ గ్రామాల నుంచి ముఖ్యంగా మహిళలు వస్తుంటారని గ్రామంలో సరియైన టాయిలెట్ సౌకర్యం లేకపోవడంతో మహిళలు వృద్ధులు ప్రయాణికులు ఇబ్బందులు పడేవారని, బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల గ్రామంలో అపరిశుభ్రత పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఈ సమస్యలు గుర్తించిన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ మంజూరు చేసిన మూడు లక్షల నిధులచే శౌచాలయాల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

### అధికారులకు కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం

బెల్లంపల్లి, సెప్టెంబర్ 3 విజన్ ఆంధ్ర : విద్యా సంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం భీమిని, నెన్నెల మండలాల్లో పర్యటించిన ఆయన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి అదనపు గదులు, భోజనశాల, వంటశాల నిర్మాణ పనులను పరిశీలించారు.

విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవడంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఓటరు జాబితా సవరణపై పరిశీలన

భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టి ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

భూ రికార్డులపై సమీక్ష

బెల్లంపల్లి సబ్‌కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ బిక్కర్ణదాస్‌తో కలిసి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూముల రీ-సర్వే, సాదాబైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రీ-సర్వేలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్, విలేజ్ రిజిస్టర్లలో వివరాలను నమోదు చేసి



రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

నెన్నెల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలోనూ రీ-సర్వే, ఓటరు జాబితా సవరణ, నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తుది దశలో ఉన్న అదనపు గదుల పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. భోజనశాల, వంటశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

వరి సాగుతో నష్టపోయే ప్రమాదం

బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామ శివారులో వరి సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, అధిక నీటి అవసరం ఉండే వరి సాగుతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపికపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

అక్కన్నపేట సెప్టెంబర్ 3 విజన్ ఆంధ్ర హుస్నాబాద్ పట్టణంలో బంజారా సోదర, సోదరీమణులు ఘనంగా నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీజ్ పండుగ విశిష్టతను, బంజారా సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ఆయన కొనియాడారు. బంజారా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో నిర్వహించిన తీజ్ వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. బంజారా సమాజం అభివృద్ధికి, వారి హక్కులు మరియు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని సతీష్ కుమార్ గారు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు, మహిళలు, యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులను నిలువునా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు మరియు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ధ్వజం**

**గోవిందరావుపేటలో కాంగ్రెస్ వైఫల్య పాలనపై బిఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ**

ములుగు జిల్లా గోవిందరావుపేట సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 3:స్థానిక మంత్రి సీతక్క వైఫల్యంపై నిలదీత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్య పాలనకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా, ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలపై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు

ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ ఎండిపోతున్న పొలాలు – స్థానిక మంత్రి వ్యవసాయానికి మారుపేరైన గోవిందరావుపేట ప్రాంతంలో సాగునీరు అందక నేడు భూములు నెర్రెలు బారాయని ఆవేదన వ్యక్తం చేశారు.బి

స్థానిక మంత్రి సీతక్క గారు నిత్యం ఈ ప్రాంతంలోనే తిరుగుతున్నా, కంటిముందు ఎండిపోతున్న పంటలు కనిపించడం లేదా అని నిలదీశారు.బి

దేవాదుల ప్రాజెక్టుపై నిర్లక్ష్యం ఉమ్మడి వరంగల్ జిల్లాకు గుండెకాయ లాంటి దేవాదుల ప్రాజెక్టులో గతంలో కేసీఆర్ గారు అదనంగా 6 పంపులు అమర్చి 4 లక్షల ఎకరాలకు నీరు అందించారని గుర్తుచేశారు.బి

ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న పంపులను నడిపే తెలివి కూడా లేదని, బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ గారు ఒత్తిడి తెస్తే తప్ప పంపులు ఆన్ చేయలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.బి

లక్నవరం కెనాల్‌పై నిర్లక్ష్యం: గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్నవరం కెనాల్ తవ్వకాలకు పూనుకుంటే రైతులను రెచ్చగొట్టి అడ్డుకున్న సీతక్క గారు, అధికారంలోకి వచ్చి 3 ఏళ్లవుతున్నా కనీసం 3-4 కిలోమీటర్ల కెనాల్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.బి

ఈరోజు కెనాల్ పూర్తయి ఉంటే లక్నవరం నిండి పొలాలు పండేవని, వానాకాలంలోనే ఇలా ఉంటే రాబోయే యాసంగిలో రైతుల పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు.బి

రుణమాఫీ, రైతుబంధు దగా: రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి కూడా చేయకుండా అతిపెద్ద మోసానికి పాల్పడ్డారని విమర్శించారు.బి

కేసీఆర్ గారు ఇచ్చిన రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 15,000 ఇస్తామని చెప్పి, నాలుగు విడతల డబ్బులను ఎగ్గొట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను తీవ్రంగా దగా చేసిందని మండిపడ్డారు.బి

యూరియా కష్టాలు – సొసైటీలపై భారం గతంలో నేరుగా లభించిన యూరియా కోసం ఈరోజు రైతులు ఉదయాన్నే 5 గంటలకే లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (సొసైటీ) ప్రభుత్వం ఇచ్చే ట్రాన్స్‌పోర్ట్, లోడింగ్ ఛార్జీలను నిలిపివేసి సొసైటీలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.

3 ఏళ్లలో కాళేశ్వరం పూర్తి చేసిన కేసీఆర్ గారిపై కాంగ్రెస్ నాయకులు 'కూలేశ్వరం' అని దుష్ప్రచారం చేశారని, నేడు సాగునీరు అందించడం చేతకాక రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో పోరిక గోవింద్ నాయక్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు గారు, గోవిందరావుపేట అధ్యక్షులు లక్క వత్తు నరసింహ, తాటి కృష్ణ, మాజీ ఎంపీటీసీ చందులాల్, మోహన్ రాథోడ్, స్వరూప, రామ్,చంద్రు, సర్పంచులు సీతారామ నాయక్, గాంధీ, రాకేష్, ఎండి వలీ బాబా, ఎండి ఖాజా పాషా, తాదూరి రఘు, కర్ర రవీందర్, ఎలవర్తి శ్రీనివాస్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు, వావిలాల పోశయ్య , కటుకూరి రాజీ, బాస శరత్, గోవిందరావుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బి



# బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిందేమీ లేదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాదవ్ రమేష్

లింగాపూర్ సెప్టెంబర్ 3(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోమండల అధ్యక్షులు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు,అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లుపరిపాలించింది బడుగు బలహీన వర్గాలకు ఏమి చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో మంచి సంక్షేమ పథకాలు అందిస్తుందని లింగాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాదవ్ రమేష్ గురువారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను ఓర్వలేక మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణాలు చేస్తున్నారు. దీనిని తక్షణమే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వేంస్రం,బాధి పటేల్,మాజీ ఎంపీటీసీ,రాథోడ్ బలిరావ్,రాథోడ్,భీంరావు,ఖిమానాయక్ తండా మాజీ సర్పంచ్,చిరంజీవి,షేక్ చాంద్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రైతులకు బాకీ పడిన ప్రతి పైసా చెల్లించాలి

### - కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ రైతు సదస్సు

### యూరియాపై ఆంక్షలు ఎత్తివేయాలి: మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, సెప్టెంబరు 3 విజన్ ఆంధ్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన, ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా గురువారం బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రైతాంగం సుభిక్షంగా ఉండేదని, ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, వరి పంటకు బోనస్, రైతు కూలీలు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రైతుభీమా ప్రీమియాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన రైతులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

బెల్లంపల్లి సెప్టెంబర్ 3 విజన్ ఆంధ్ర : జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్, నస్పూర్ తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. తాండూర్ తహసీల్దార్ కార్యాలయంలో రాబోయే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతి పనులు, రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులు చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనులను నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు.

అనంతరం నస్పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ పనుల పురోగతి, 22–ూ భూములకు సంబంధించిన పనులను సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని, 22–ూకు సంబంధించిన అంశాలను పరిశీలించి పెండింగ్ పనులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల రాజస్వ మండల అధికారి నూతన కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించి కార్యాలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో విద్యార్థుల మృతిపై తీవ్ర ఆరోపణలు

### - కమ్మదనం గురుకులాన్ని ముట్టడించిన గిరిజన, విద్యార్థి సంఘాలు

### - షాద్‌నగర్, విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 3:--




కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో గిరిజన విద్యార్థిని ముడావత్ అశ్విని మృతి ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ గిరిజన, విద్యార్థి సంఘాల నాయకులు గురువారం పాఠశాలను ముట్టడించారు. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రాంబాబు నాయక్ పిలుపుతో నిర్వహించిన ఆందోళనలో ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ, బీఆర్ఎస్, జనసేన, యువసేత ప్రతినిధులు పాల్గొన్నారు.

గురుకులం ఎదుట ధర్నా నిర్వహించిన నాయకులు అశ్విని మృతిపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్, బోధన, హాస్టల్ సిబ్బంది పాత్రపైనా విచారణ జరపాలని కోరారు. గతంలోనూ కమ్మదనం గురుకులంలో విద్యార్థుల మృతికి సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ, వాటిపైనా నిజనిర్ధారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

గురుకులాల్లో విద్యార్థుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. అశ్విని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆందోళన నేపథ్యంలో ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళనకారులు విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు అవకాశం కల్పించారు. కార్యక్రమంలో వాలియా నాయక్, పుట్నాల సాయికుమార్, వద్ల శ్రీకాంత్, లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి పది మంది యువకుల చేరిక

మల్లంపల్లి(విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 3 : భారతీయ జనతా పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు గూడెల్లి కొమురెల్లి ఆధ్వర్యంలో దేవనగర్ గ్రామానికి చెందిన పది మంది యువకులు బీజేపీలో చేరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, మండల ఇన్‌చార్జి కృష్ణాకర్‌రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, రుణమాఫీ, విద్యా భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు కూలీలకు ఉపాధి హామీ తదితర హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టకుండా అవినీతి, కుంభకోణాలపై దృష్టి సారిస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీలో చేరిన బొమ్మర వేణి అజయ్‌ను గ్రామ



బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాచర్ల వరుణ్‌ను బూత్ ఉపాధ్యక్షుడిగా, ముక్కామల రంజిత్‌ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దండిగా వెంకన్న, మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి గౌడ్, బండి బాబు, జనరల్ సెక్రెటరీ ఎండిగా రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మామిడిశెట్టి రాజేందర్, సీనియర్ నాయకులు బొమ్మరాతి సారన్న, కాగితేజు చంద్రచారి తదితరులు పాల్గొన్నారు. బీజేపీలో చేరిన వారిలో గాదెర వేణ రజనీకాంత్, ఉప్పు చారి, దండిగా శ్రీధర్, గూడెల్లి హరీష్ తదితరులు ఉన్నారు.

# నితీష్‌రెడ్డి మృతి బాధాకరం: కె.ఎస్. రత్నం

చేవెళ్ల, సెప్టెంబర్ 03 (విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు గుడుపల్లి నితీష్‌రెడ్డి మృతి ఎంతో బాధాకరమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం అన్నారు. నితీష్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.ఎస్. రత్నం మాట్లాడుతూ... నితీష్‌రెడ్డిని కోల్పోవడం పార్టీకి, ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. పార్టీ కోసం నితీష్‌రెడ్డి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. నితీష్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు మహేందర్ పీసరి శ్రీకాంత్ రెడ్డి, తాటికొండ కరుణాకర్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, ధనుష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్‌పర్సన్ చందన రవీందర్

గజ్వేల్, 03 సెప్టెంబర్ 2026 (విజన్ ఆంధ్ర) :శ్రావణ మాస పూజల సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్ గజ్వేల్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి చేరుకున్న చైర్‌పర్సన్‌కు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రావణ మాస పూజల్లో భాగంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలలో చైర్‌పర్సన్ పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ చందన రవీందర్‌ను శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్ మాట్లాడుతూ శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతుండటం అభినందనీయమని కొనియాడారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పట్టణం అన్ని రంగాల్లోనూ మరింత అభివృద్ధి చెందాలని అయ్యప్ప స్వామివారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొగ్గుల సురేష్, ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, సెప్టెంబర్ 03, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన హెడ్ సొసైటీ ఉట్నూర్, ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఎమ్మెల్యే బొజ్జు సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.




# హైకమాండ్ నిర్ణయం..

## పార్టీ క్రమశిక్షణకు సంకేతం

### -- మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతా నరసింహ



కడ్తల్ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) ఆమనగల్లు: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విషయంలో కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతా నరసింహ అన్నారు. హైకమాండ్ నిర్ణయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కట్టుబడి ఉండాలని, ఇది పార్టీ క్రమశిక్షణకు మంచి సంకేతమని పేర్కొన్నారు. గురువారం ఆమనగల్లు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీలో క్రమశిక్షణ రేఖ దాటితే ఎవరినీ ఉపేక్షించబోమనే విషయాన్ని హైకమాండ్ నిర్ణయం స్పష్టం చేస్తోందన్నారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు, ఆమె వ్యవహరించిన తీరు పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆమెకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించినప్పటికీ, ఆ బాధ్యతను నిలబెట్టుకోలేక పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించేలా వ్యవహరించారని అన్నారు. పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పార్టీ ప్రతిష్టను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ నిర్ణయాలను గౌరవించడం, అధిష్ఠానం ఆదేశాలను పాటించడం ప్రతి నాయకుడి బాధ్యత అని స్పష్టం చేశారు. వ్యక్తిగత అభిప్రాయాల కంటే పార్టీ ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రతిష్టకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న సమయంలో నాయకుల మధ్య సమన్వయం ఎంతో అవసరమన్నారు. హైకమాండ్ నిర్ణయాలను ప్రశ్నిస్తూ బహిరంగ వ్యాఖ్యలు చేయడం వల్ల కార్యకర్తల్లో గందరగోళం ఏర్పడటంతో పాటు ప్రజల్లో పార్టీపై ప్రతికూల భావన కలిగే అవకాశం ఉందన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని గీతా నరసింహ కోరారు.

# ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన

## గ్రామపంచాయతీ సమావేశం

మల్లంపల్లి,(విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 3: ఆయిల్ పామ్ పంట సాగుపై వ్యవసాయ శాఖఆత్మ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం భూపాల్ నగర్ గ్రామపంచాయతీ సమావేశం మందిరం లో నిర్వహించడమైనది జరిగింది ఇందులో జిల్లా ఉద్యానవన అధికారి శ్రీ సంజీవ రావు గారు ,ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, సర్పంచ్ నాగిడిరమణారెడ్డి, మండలవ్యవసాయ అధికారి నల్లెల్ల శ్రీధర్ ,ఏఈఓ కావ్య , హెచ్ఈఓజీవన్ రెడ్డి ఆత్మ సభ్యులు బిలవత్ మల్లిక, సొంశెట్టి బక్కయ్య, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు సందీప్, గ్రామపంచాయతీ కార్యదర్శి నిరంజన్, రైతులు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రమేష్ బాబు, వెంకట్ రెడ్డి మొగిలి మాధవరెడ్డి భద్రయ్య తిరుపతిరెడ్డి మల్లారెడ్డి సుధాకర్ రెడ్డి జి భద్రయ్య శివ ఇతర రైతులు పాల్గొనడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ సాగుపై వివరంగా జిల్లా ఉద్యాన అధికారి సంజీవ్ రావు గారు తెలియజేశారు వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సబ్సిడీ వివరాలు అంతర పంటల సాగు, బిందు పరికరాలపై, జాతీయ వెదురు మిషన్ పై రాయితీ, సెంట్రలైజ్డ్ కిచెన్ క్లస్టర్ ప్రోగ్రాం కూరగాయల సాగు డిజిటల్ పంటల సర్వే ఉద్యానవన శాఖలో అమలవుతున్న రాయితీ వివరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఆత్మ చైర్మన్ కే రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ



బోరుబావుల కింద నీటి వసతి గల ప్రాంతాల్లో మాత్రమే ఆరుతడి పంటలు ఆయిల్ ఫామ్ పండ్ల తోటల ను సాగు చేయాలన్నారు వెల్లిన ప్రభావం తట్టుకోవడానికి చిన్న నీటి కుంట నిర్మించుకోవాలని ప్రతి వర్ష వర్షం నీటినికాపాడుకునే ప్రయత్నం చేయాలన్నారు మండల మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యూరియా యాప్ ను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఎరువులను బుక్ చేసుకోవాలన్నారు అని రైతు గ్రూపులలో ప్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ పంపించడం జరిగింది అని పంటలను డిజిటల్ క్రాప్ సర్వే కింద నమోదు చేసుకోవాలన్నారు వివరాలకు సమీప వ్యవస్థ విస్తరణ అధికారులను, డిజిటల్ క్రాప్ట్ సర్వే వాలంటీర్స్ ను సంప్రదించాలన్నారు

# సింగాటం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

గజ్వేల్ నియోజకవర్గం, 03 సెప్టెంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గోపిక, కృష్ణుల వేషధారణలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారిలో మంచి విలువలను పెంపొందించి, భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు గోపిక, కృష్ణుల వేషధారణలో పాఠశాలకు విచ్చేసి, పాఠశాల ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుకునూరి శేఖర్, యశోద, కృష్ణ, రవీణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేస్లాపూర్ ఆశ్రమ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొజ్జు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 03, (విజన్ ఆంధ్ర) : ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులను పరిశీలించి, విద్యార్థినులతో ముచ్చటించారు. విద్యార్థినులతో నేరుగా ఇంటరాక్ట్ అయిన ఎమ్మెల్యే వారి చదువు, పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలు, అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఎమ్మెల్యే బొజ్జు పలు సూచనలు చేస్తూ కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా ఎదగాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థి దశలోనే మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు.

